విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily




అనకాపల్లి | సంపుటి: 3 | సంచిక: 328 | శుక్రవారం | 02-05-2025 | ఎడిటర్ : చింతమనేని అనీల్ కుమార్ | పేజీలు : 8 | వెల : 3.00

## స్పోర్ట్స్ కోటాలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్



**అమరావతి పెన్ సత్తా :** ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం మరో తీపి కబురు ప్రకటించింది. క్రీడా కోటాలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. తగిన విద్యార్హతలు కలిగిన అభ్యర్థులకు ఎలాంటి రాతపరీక్ష లేకుండానే ఉద్యోగాలు ఇవ్వనున్నారు. మొత్తం 421 పోస్టులను భర్తీ చేయనున్నట్టు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తులు మే 2 నుంచి ప్రారంభం కానుండగా, మే 31తో గడువు ముగుస్తుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు మీకోసం ప్రత్యేకంగా శ్రీకాకుళం జిల్లా – 16, విజయనగరం జిల్లా – 10, విశాఖపట్టణం జిల్లా – 32, కృష్ణా జిల్లా – 34, గుంటూరు జిల్లా – 33, ప్రకాశం జిల్లా – 20, నెల్లూరు జిల్లా – 17, తూర్పుగోదావరి జిల్లా – 38, పశ్చిమగోదావరి జిల్లా – 29, వైఎస్ఆర్ కడప జిల్లా – 20, కర్నూలు జిల్లా – 73, చిత్తూరు జిల్లా – 41, అనంతపురం జిల్లా – 22, రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ 2025 నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమవగా, ఈ నెల 15 వరకు దరఖాస్తులు కొనసాగనున్నాయి. ఆసక్తి, అర్హత కలిగిన వారు ఈ పోస్టులకు కూడా అప్లై చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

## సింహాచలానికి చంద్రబాబు వెళ్లకుండా మంచిపని చేశారా?



**అమరావతి పెన్ సత్తా :** ఏదైనా విపత్తు విరుచుకుపడితే వెంటనే అక్కడకు వెళ్లి బాధితులను ఆదుకోవడానికి ముందుంటారు, అది విశాఖపట్నంలో జరిగితే ఆఘమేఘాల మీద వాలిపోతారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు. అధికారంలో ఉన్నా లేకున్నా ఏదైనా కష్టం వచ్చిందన్న అభిప్రాయం కలిగినంతనే బాధితులకు అండగా నిలుస్తానన్న భరోసాను కల్పించేందుకు వీలుగా చంద్రబాబు చర్యలు ఉంటాయి. అయితే తాజాగా చందనోత్సవం సందర్భంగా సింహాచలంలో నిర్మించిన గోడ కూలటం, ఏడుగురు దుర్మరం పాలు కావటం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితుల్ని పరామర్శించేందుకు వీలుగా చంద్రబాబు విశాఖ పర్యటన ఉంటుందని అందరూ ఆశించారు. అందుకు భిన్నంగా ఆయన విశాఖకు వెళ్లలేదు. ఆ మాటకు వస్తే పార్టీ సీనియర్ నేత తనకు అత్యంత సన్నిహితుడైన దేవినేని ఉమ ఇంట్లో జరుగుతున్న పెళ్లికి సైతం హాజరుకాలేదు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైన ఈ వివాహ మహోత్సవానికి చంద్రబాబు దూరంగా ఉన్నారు. తన తీరుకు భిన్నంగా వ్యవహరించిన చంద్రబాబు ఈ రెండు ప్రోగ్రామ్ లకు హాజరు కాకుండా మంచి పని చేసినట్లుగా చెబుతున్నారు. సింహాచల దుర్ఘటన వేళ, చంద్రబాబు విశాఖకు వచ్చి, ఆ తర్వాత ఆలయం వద్దకు వచ్చి ఉంటే ఇబ్బందికరంగా ఉండేది, భక్తులు అవస్తల పాలయ్యేవారు. ముఖ్యమంత్రికి ఉండే భద్రతా ఏర్పాట్లు భక్తులకు కష్టాన్ని మిగిల్చేవి. అందు లోనూ చందనోత్సవ కార్యక్రమానికి లక్షలాదిగా భక్తులు వచ్చే సందర్భంగా తాను అక్కడికి వెళ్లటం ద్వారా, భక్తులను మరింత ఇబ్బంది పెట్టినట్లు అవుతుందన్న ఆలోచనతో సీఎం చంద్రబాబు తన విశాఖ పర్యటనను వాయిదా వేసుకున్నట్లు చెబుతున్నారు. విశాఖలో తీవ్ర విషాదం చోటు చేసుకున్న వేళ, పార్టీ సీనియర్ నేత ఇంట్లో జరిగే వివాహ వేడుకకు హాజరై ఉంటే చంద్రబాబు మరిన్ని విమర్శల్ని మూటకట్టుకునే వారు. అన్ని కార్యక్రమాల్ని రద్దు చేసుకొని, సింహాచలం దుర్ఘటన పై సమీక్షను నిర్వహించటం గమనార్హం. ఒక విధంగా ఇదే మంచి పద్దతిగా చెప్పక తప్పదు. బాధితులకు అందాల్సిన సహాయ చర్యలతో పాటు, దుర్ఘటన తర్వాత చోటు చేసుకునే ఘటనల్ని హ్యాండిల్ చేసేందుకు అవసరమైన యంత్రాన్ని పెద్ద ఎత్తున మొహరించటం లాంటివి, తన పర్యటన కారణంగా ఆలస్యం చేస్తాయన్న విషయాన్ని అర్థం చేసుకునే విశాఖ పరామర్శకు దూరంగా ఉన్నట్లుగా తెలుస్తోంది. మొత్తంగా తన అలవాటుకు భిన్నంగా బయటకు రాకుండా, ఒకే చోట ఉండి, ఉదయం నుంచి సాయంత్రం వరకు సహాయక చర్యల మీద సమీక్షించటంతో పనులు వేగంగా జరిగినట్లుగా చెబుతున్నారు.

## అట్టారి–వాఘా సరిహద్దు సంపూర్ణంగా మూసివేత

**న్యూ దిల్లీ :** భారత్–పాకిస్తాన్ మధ్య ఉన్న అట్టారి–వాఘా సరిహద్దు వద్ద క్రాసింగ్ పాయింట్‌ను గురువారం అధికారులు మూర్తిగా మూసివేశారు. ఈ క్రాసింగ్ పాయింట్ నుంచి గురువారం ఇరు దేశాల నుంచి ఒక్కరూ కూడా సరిహద్దులు దాటలేదని అధికారులు తెలిపారు. పహల్గాంలో ఉగ్రదాడి తరువాత భారత్‌లో స్వల్పకాలిక వీసాతో ఉన్న పాకిస్తానీ పౌరులందరూ దేశం విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశించింది. దీంతో గతవారం రోజుల నుంచి ఈ క్రాసింగ్ పాయింట్ ద్వారా పాకిస్తానీ పౌరులు భారీగా తరలివెళ్లారు. బుధవారం 125 మంది తిరిగివెళ్ళగా, గత ఏడు రోజుల్లో మొత్తం 911 మంది తిరిగివెళ్లారు. అలాగే పాకిస్తానీ వీసా ఉన్న 15 మంది భారతీయులు కూడా బుధవారం పాకిస్తాన్ కు వెళ్లారు. దీంతో పాక్‌కు వెళ్లిన ఇలాంటి వారి సంఖ్య 23 కు చేరుకుంది. అదే విధంగా మరో వైపు, 152 మంది భారతీయులు, భారత్ లాంగ్ టర్మ్ వీసా ఉన్న 73 మంది పాకిస్తానీయులు బుధవారం పంజాబ్ లోని అమృత్‌సర్ జిల్లాలో అంతర్జాతీయ సరిహద్దు క్రాసింగ్ పాయింట్ నుంచి భారత్ లోకి ప్రవేశించారు. దీంతో భారత్ లోకి వచ్చిన ఇలాంటివారి మొత్తం సంఖ్య 1,617 కు 224 కు చేరుకుంది. కాగా, ఈ సరిహద్దు నుంచే కాకుండా విమానాల ద్వారా భారత్, పాకిస్తాన్ దేశాల నుంచి పౌరులు బయలుదేరి ఉండొచ్చనని అధికారులు చెబుతున్నారు. కరాచీ, లాహెూర్ విమానాశ్రయాల పై పాక్ ఆంక్షలు కరాచీ, లాహెూర్ విమానాశ్రయాల పై పాకిస్తాన్ ప్రభుత్వం ఆంక్షలు విధించింది. ఈ విమానాశ్రాయల్లో కొన్ని నిర్థిష్ట ప్రాంతాలను మే 1 నుంచి 31 వరకూ ప్రతీ రోజు నాలుగు గంటల పాటు మూసివేస్తున్నట్లు ప్రకటించింది. భద్రత అంశాల కారణంగా నిర్ణయం తీసుక్నుట్లు తెలిపింది. ప్రతిరోజూ ఉదయం 4 గంటల నుంచి 8 గంటల వరకూ గగనతలం మూసివేస్తున్నట్లు పాకిస్తాన్ పౌర విమానయాన అథారిటీ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే ఈ మూసివేత కారణంగా వాణిజ్య విమాన కార్యకలాపాలకు **అంతరాయం కలగదని తెలిపింది. ఈ మూసివేత సమయంలో విమానాలను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్లిస్తామని తెలిపింది. అలాగే దేశవ్యాప్తంగా ఉన్న అన్ని విమానాశ్రయాలను హై అలర్ట్‌లో ఉంచినట్లు వెల్లడించింది. సరైన డాక్యుమెంటేషన్, గుర్తింపు లేకుండా ఏ విమానాన్ని కూడా అనుమతించమని తెలిపింది.**




## ఇది మోదీ ప్రభుత్వం ఒక్కొక్కడినీ లేపేస్తాం అమిత్ షా వ్యాఖ్యలు



**న్యూ దిల్లీ :** జమ్ముకశ్మీర్ లోని పహల్గాం ఉగ్రఘటన తర్వాత భారత్, పాకిస్థాన్ ల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కు గట్టిగా బుద్ధి చెప్పాలని యావత్ భారతావని కసిగా రగిలిపోతోంది. ఇక భారత్, పాకిస్థాన్ సరిహద్దులో యుద్ధం ఏ క్షణం ప్రారంభం అవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. భారత్ ఎప్పుడు, ఎలా ఎక్కడ దాడి చేస్తుందోనని కంటిమీద కునుకు లేకుండా పాకిస్థాన్ భయంతో ఉంది. ప్రస్తుతం పహల్గాం ఉగ్రవాదుల జాడను కనిపెట్టే పనిలో ఎన్ఐఏ నిమగ్నమైంది. ఈ క్రమంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో టెర్రరిజంను అంతం చేయాలని ప్రధాని మోదీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు. ఉగ్రవాదులు విజయం సాధించామని అనుకోవద్దని హెచ్చరించారు. ఇది ప్రధాని మోదీ ఇండియా ఒక్కొక్కడినీ లేపేస్తామని సంచలన వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి ఓ పిరికిపంద చర్య అని, దీన్ని విజయంగా భావించే ఉగ్రమూకలను ఏరిపారేస్తామన్నారు. దేశంలో ఉగ్రవాదాన్ని అణచివేస్తామని స్పష్టం చేశారు. దేశం లోని **140** కోట్లమంది భారతీయులు మాత్రమే కాదు. ప్రపంచం మొత్తం భారత్ వెంటే ఉంది. అన్ని దేశాలు ఉగ్రవాదం పై పోరాడుతున్నాయి. టెర్రరిజాన్ని అంతం చేసేంత వరకూ మా పోరాటం ఆగదు అని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. మరో వైపు ఇప్పటికే త్రివిధ దళాలతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం నిర్వహించారు. త్రివిధ దళాలకు ప్రధాని మోదీ పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. టైమ్, డేట్ మీరే ఫిక్స్ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. పాకిస్థాన్ కు ఎలాంటి జవాబు ఇవ్వాలో సైన్యమే నిర్ణయిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలన్నదే తమ ధ్యేయమని తెలిపారు. ఈ సమావేశం దాదాపు గంటన్నర పాటు జరిగింది. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. ఈ సమావేశం అనంతరం ఆర్‌ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తోనూ ప్రధాని మోదీ కీలక సమావేశం నిర్వహించారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం నెలకొన్న పరిణామాల పై ఇరువురు చర్చించుకున్నారు. ఉగ్రవాద అంతానికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని మోహన్ భగవత్ ప్రధాని మోదీకి హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. మరో వైపు పహల్గాం ఉగ్రదాడి ఎన్ఐఏ దర్యాప్తు ముమ్మరం చేసింది. తాజాగా లభించిన రెండు కీలక వీడియోల ఆధారంగా ఉగ్రదాడిని ఎన్ఐఏ విశ్లేషిస్తోంది. జిప్ లైన్ ఆపరేర్లను విచారణ చేస్తున్న ఎన్ఐఏ, బైరసన్ లోయలో ఉగ్రవాదులు వాడిన **40** క్యాట్రిడ్జ్ లను గుర్తించింది. ఈ మేరకు విచారణను ముమ్మరం చేసింది. మరో వైపు భారత్ ఈ రోజో, రేపో తమ పై యుద్ధం చేసేందుకు సిద్ధమవుతోందని పాకిస్తాన్ సమాచార మంత్రి అతుల్లా తరార్ ఇటీవల వ్యాఖ్యానించారు. అయితే భారత్ దాయాది దేశం పై సర్జికల్ స్ట్రైక్ మొదలెట్ట బోతున్నట్లు తెలుస్తోంది. మే **02** ప్రధాని మోదీ భారత జాతిని ఉద్దేశించి సందేశాన్ని ఇవ్వనున్నారని సమాచారం అందుతోంది. ఇప్పటికే కఠినమైన చర్యల్లో భాగంగా పాకిస్థాన్ ను ఆర్థికంగా కోలుకోలేని దెబ్బతీసింది భారత ప్రభుత్వం. సింధూ జలాల రద్దుతో పాటు, వీసాలు రద్దు, అటారీ– వాఘా బోర్డర్ మూసివేత కారణంగా పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. పాకిస్థాన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అతి కొద్దిరోజుల్లోనే ఆ దేశంలో ఆర్థిక మాంద్యంలో కొట్టుకుపోనుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## అమరావతికి జగన్ వెళ్లాలా, వద్దా అనే గందరగోళంలో వైసిపి



**తాడేపల్లి పెన్ సత్తా :** రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభానికి జగన్ హాజరుకావాలా, వద్దా? అనే విషయమై వైసీపీలో తీవ్ర చర్చ జరుగుతోంది. రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభ వేడుకకు ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహిస్తోంది. ప్రధాని మోదీ హాజరవుతున్న కార్యక్రమానికి రాష్ట్రం లోని ప్రముఖులు అందరికీ ప్రభుత్వం ఆహ్వానాలు పంపింది. ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే అని చెబుతున్న ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేకంగా ఆహ్వానిస్తోంది. ఇందులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి కి కూడా ఆహ్వానపత్రిక అందింది. అయితే ప్రభుత్వ ఆహ్వానం పై వైసీపీ ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. మరో వైపు రాజధాని పనుల పునఃప్రారంభానికి జగన్ హాజరుకావాలా, వద్దా అనే విషయ మై వైసీపీలో తీవ్ర చర్చ జరుగుతోంది. రాష్ట్ర ప్రజలు అంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రాజధాని పనులు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. లక్ష కోట్ల రూపాయల విలువైన పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. అయితే ఈ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి జగన్ హాజరు పై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ప్రభుత్వం ఆయనను అధికారికంగా ఆహ్వానించింది. గతంలో మూడు రాజధానుల నినాదం తీసుకున్న జగన్ ఇప్పుడు వైఖరి మార్చుకుని ప్రభుత్వ ఆహ్వానం మేరకు పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి వెళతారా,లేదా అనేది చర్చకు దారితీస్తోంది. కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతికి మాత్రమే కట్టుబడి పనిచేస్తోంది. భవిష్యత్తులో ఎవరు వచ్చినా రాజధాని ,మార్చలేని విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకుంటోంది. గతంలో ఉమ్మడి రాజధానిగా హైదరాబాదు ఉండటం వల్ల రాజధానిగా అమరావతిని అప్పట్లో కేంద్ర ప్రభుత్వం గుర్తించలేదని చెబుతున్నారు. ఇప్పుడు ఉమ్మడి రాజధాని కాలపరిమితి తీరిపోవడం వల్ల అమరావతి రాజధానిగా ప్రకటిస్తూ పార్లమెంటులో చట్టం చేయడంతోపాటు, గెజిట్ విడుదల చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. ఇక కేంద్ర ప్రభుత్వం కూడా అమరావతికి అనుకూలంగానే వ్యవహరిస్తోంది. శుక్రవారం దాదాపు రూ.57 వేల కోట్ల విలువైన కేంద్ర ప్రభుత్వ పనులను కూడా అమరావతి కేంద్రంగానే ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఈ పరిస్థితుల్లో ఇంకా పాత నినాదం తోనే ముందుకెళితే ఏం అవుతుంది, వైఖరి మార్చుకున్నామని అమరావతికి అనుకూలంగా నిర్ణయం తీసుకుంటే రాజకీయంగా జరిగే లాభనష్టాలేంటి అన్న విషయమై వైసీపీలో చర్చ జరుగుతోంది. అందుకే ప్రభుత్వ ఆహ్వానం పై అనుకూలంగా కానీ, వ్యతిరేకంగా కానీ వైసీపీలో ఏ ఒక్కరూ మాట్లాడలేదని అంటున్నారు. మరో వైపు రాజధాని పనుల టెండర్లు, అదనపు భూసమీకరణ వంటివాటిని నిశితంగా గమనిస్తున్న వైసీపీ, ఆయా అంశాల్లో ఏమైనా తప్పు దొర్లితే అవకాశంగా మల్చుకోవాలని ఎదురుచూస్తోంది. దీంతో అమరావతి పనుల పునఃప్రారంభానికి మాజీ సీఎం జగన్ హాజరు పై అస్పష్టత కొనసాగుతోంది. తాను వెళ్లకుండా పార్టీ తరఫున ప్రతినిధులను పంపితే సరిపోతుందా అన్నది వైసీపీలో చర్చిస్తున్నారు. పార్టీ తరఫున ఎవరు వెళ్లినా అమరావతికి మద్దతు తెలిపినట్టై అవుతుందని అంటున్నారు. అలా అయితే దాన్ని సమర్థించు కోవడం పైనా చర్చిస్తున్నారు. మొత్తానికి అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమం వైసీపీని గందరగోళ పరిస్థితిలోకి నెట్టేసిందని అంటున్నారు.

# పింఛన్లు సకాలంలో అందించాలి కలెక్టర్

**అనకాపల్లి, పెన్ సత్తా, మే 01:** పేదల సేవలో భాగంగా పంపిణీ చేస్తున్న ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు సక్రమంగా, సకాలంలో పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం అనకాపల్లి మండలం కోడూరు పంచాయతీ ఎస్.సి. కాలనీలో ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు పెన్షను డబ్బులు అందజేసారు. పెన్షను పంపిణీకి ముందుగా ముఖ్యమంత్రి సందేశం లబ్దిదారులకు వినిపించారు. ఈ సంధర్బంగా జిల్లా కలెక్టరు లబ్దిదారులతో మాట్లాడుతూ ప్రతి నెల పెన్షన్లు సక్రమంగా అందుతున్నాయా, ప్రభుత్వం అందిస్తున్న పెన్షను డబ్బులు పూర్తిగా అందుతున్నాయా, పెన్షను అందజేస్తున్నపుడు ఎవరైనా డబ్బులు అడుగుతున్నారా వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్లు అందుకున్నప్పుడు డబ్బులు సరిచూసు కోవాలని తెలిపారు. లబ్దిదారులు పెన్షన్లు పంపిణీ ప్రక్రియ పై సంతృప్తి, సంతోషం వ్యక్తంచేసారు. అనంతరం జిల్లా కలెక్టరు అధికారులతో మాట్లాడుతూ పెన్షన్లు పంపిణీ తొలిరోజే పూర్తిచేయుటకు కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ. ప్రోజెక్టు అధికారి కె.శచీదేవి, మండల అభివృద్ధి అధికారి నర్సింగరావు, గ్రామ సర్పంచ్ సేనాపతి లక్ష్మీశ్రీనివాస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.






# జనసేన కండువా వేసుకున్న వైఎస్సార్సీపీ నాయకులు

**- 200 మందితో జనసేనలో చేరిన మల్లవరం సర్పంచ్ పిన్నమరాజు వాసు**

**అచ్యుతాపురం, పెన్ సత్తా, మే 01:** అచ్యుతాపురం మండలంలో కూటమి అభివృద్ధి పట్ల ఆకర్షితులై వైఎస్ఆర్సిపి నాయకులు కండువాలు మారుస్తున్నారు. మండలంలో వైసీపీ శ్రేణులు కూటమి పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికే 50% పైగా వైఎస్సార్ సీపీ నేతలు జనసేన, టిడిపి తీర్థం పుచ్చుకోగా మిగిలివారు సైతం కూటమి వైపే చూడడం గమనార్హం. దీంతో వైసీపీ అచ్యుతాపురం మండలంలో దాదాపు పతనావస్థకు చేరినట్లే. దీనికి ప్రధాన కారణం నియోజకర్గంలో వైసీపీ ని నడిపించే నాయకుడు లేకపోవడం. రెండు మండల పార్టీ ప్రతినిధులు, ముఖ్య నాయకులు సైతం జవసత్వాలు లేని విధానాలను పాటించి పార్టీకి చెడ్డ పేరు తేవడం కారణం. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేస్తున్న అభివృద్ధి, పార్టీ శ్రేణులతో మమేకమతున్న తీరు కూడా వైఎస్ఆర్సిపి నేతలకు జనసేన ప్రత్యామ్నాయంగా కనిపిస్తోంది. తాజాగా నియోజవర్గ స్థాయి లోనే పేరు ప్రఖ్యాతలు ఉన్న మల్లవరం సర్పంచ్ పిన్నమరాజు వాసు జనసేనలో చేరడం తీవ్ర చర్చకు దారితీసింది. మాజీ ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితుడుగా పేరొందిన వాసు గతంలో వైసిపి, అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఈ కారణంగానే ఆయా పార్టీల అధిష్టానాలు వాసుకు పలు కీలక పదవులు కూడా ఇచ్చిన సందర్భాలు వున్నాయి. ముందుగా వైసీపీ జిల్లా అధికారి ప్రతినిధిగా కీలక బాధ్యతలు నిర్వహించిన పిన్నమరాజు వాసు, అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ గానూ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుని గాను పనిచేసే తాజాగా మల్లవరం సర్పంచ్ గా ఎన్నిక అయ్యారు. పిన్నమరాజు వాసు వైయస్సార్సీపి వీడటం ఆ పార్టీ కి కోలు కోలేని దెబ్బగా అభివర్ణిస్తున్నారు. ముఖ్యంగా నరేంద్రపురం, జగన్నాధపురం, మల్లవరం, ఉప్పవరం, ఎర్రవరం ప్రాంతాలలో సంస్థాగతంగా గట్టిగా పట్టున్న నేత వాసు. ఈ కారణంగానే ఇప్పటికే 200 మంది శ్రేణులతో పిన్నమరాజు వాసు జనసేన లోకి చేరడంతో, కొండకర్ల జంక్షన్ నుంచి జగన్నాధపురం, వరకు గల పలు గ్రామాల్లో వైఎస్ఆర్సిపి తుడిచి పెట్టకు పోయినట్లే. అచ్యుతాపురం మండలం తో పాటు, ఎలమంచిలి నియోజకవర్గంలో ఈ పార్టీ మార్పులు తీవ్ర చర్చకు దారి తీయడంతో వైసీపీ నష్ట నివారణ చర్యలకు దిగింది కానీ ఆ పార్టీని మండల స్థాయిలో సమర్థవంతంగా నడిపే నాయకత్వం లేదని పార్టీ చెందిన నాయకులు, కార్యకర్తలు గుసగుసలాడు కుంటున్నారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి అచ్చుతాపురం మండలం లోని వైసీపీ నాయకుల కదలికలు జనసేనకు చక్కని బాసటగా నిలుస్తున్నాయి అని అంటున్నారు. మరో వైపు జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ నేతృత్వంలో మరో ఏడాది నాటికి నియోజకవర్గంలో జనసేనను అత్యంత బలీయమైన పార్టీగా మారుస్తున్నారని, రానున్న రోజుల్లో మరిన్ని పార్టీ నుంచి వలసలు ఉంటున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.




# రైతులు, రెవెన్యూ అధికారులు, నేషనల్ హైవే సిబ్బంది సమీక్షలో పంచకర్ల

**- నీటి పారుదల వసతులు పునర్ నిర్మించాలని రైతుల వినతి**

**సబ్బవరం పెన్ సత్తా మే 01:** మండలం నుంచి రాయపూర్ నుంచి విశాఖపట్నం ఎకనామిక్ కారిడార్ నేషనల్ హైవే విస్తరణలో నీటి పారుదల వసతుల పై స్థానిక రైతులు, అధికారులు, నేషనల్ హైవే సిబ్బందితో సమీక్షా కార్యక్రమాన్ని నిర్వహించి, రోడ్డు విస్తీర్ణ పనులను పరిశీలించిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు. గురువారం పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలంలో నాలుగు గ్రామాలు చెన్నయ్యపాలెం, తవ్వవానిపాలెం, పెద్ద నాయుడుపాలెం, ఆదిరెడ్డిపాలెం గ్రామ రైతులు, ప్రజలతో రాయపూర్ టు విశాఖపట్నం నేషనల్ హైవే విస్తరణలో భాగంగా సబ్బవరం మండలం చెన్నయ్యపాలెం గ్రామం నందు కోల్పోతున్న నీటిపారుదల వసతులన్నీ పునర్ నిర్మించవలసిందిగా కోరుతూ రైతులు, రెవెన్యూ అధికారులు నేషనల్ హైవే సిబ్బందితో సమీక్ష కార్యక్రమం నిర్వహించి, రోడ్డు విస్తీర్ణ పనులను, చెరువు ఆయకట్టను పరిశీలించిన పంచకర్ల రమేష్ బాబు. ఈ సమక్ష కార్యక్రమంలో రైతులు మాట్లాడుతూ ప్రస్తుత రోడ్డు నిర్మాణంలో భాగంగా కాలువలు, చెరువులు పూర్తిగా కూల్చివేసి రైతులకు తీవ్ర అన్యాయం చేసే విధంగా రోడ్డు కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్నారని, కావున సదరు సమస్యలు పరిష్కరించే దిశగా పునః పరిశీలించవలసింది గా రైతులందరూ రమేష్ బాబుని కోరడం జరిగినది. ఈ విషయమై స్థానిక శాసనసభ సభ్యులు రమేష్ బాబు సానుకూలంగా స్పందించి రైతులందరికీ న్యాయం జరిగే విధంగా అధికారులందరితో సమీక్ష నిర్వహించి సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు తీసుకు వెళ్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి చిన్ని కృష్ణ, ఇరిగేషన్ జె ఇ నళిని, రెవెన్యూ ఆర్ ఐ వీరయ్య, నేషనల్ హైవే ఉన్నతాధికారులు, మండల పార్టీ అధ్యక్షులు కర్రి కనకరాజు, బర్రెడ్డి అప్పారావు, తవ్వవానిపాలెం సర్పంచ్ భోగం సోమ నాయుడు, సబ్బవరపు కనకరాజు, సబ్బవరపు చిన్న బాబు, సింగంపల్లి అప్పలనాయుడు, బయలుపూడి దేవుడు బాబు, సబ్బవరపు అశోక్, కిల్లి వెంకట సత్యనారాయణ, మొదలగు స్థానిక ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.









# పబ్లిక్ గ్రీవెన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం పెన్ సత్తా మే 01:** దక్షిణ నియోజకవర్గం పరిధిలో సీతంపేట కార్యాలయం లో గురువారం పబ్లిక్ గ్రీవెన్స్ డే లో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి పలు సమస్యల పై వచ్చిన వినతి పత్రాలను నేరుగా స్వీకరించారు. అనంతరం ఆ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ వార్డునుంచి ప్రజలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.





# రీ-సర్వే ని రైతులు అందరూ వినియోగించు కోవాలి చిన్నా

**పరవాడ పెన్ సత్తా మే 01:** రావాడ గ్రామ పంచాయతీ లో రీ-సర్వే మొదలు అవుతుందని, రైతులు అందరూ వినియోగించు కోవాలి అని వియ్యపు చిన్నా (మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు) కోరారు. నేడు శుక్రవారం ఉదయం గం7:00 లకు రీ-సర్వే కార్యక్రమము లో భాగంగా రావాడ గ్రామ పంచాయతీ సర్వే నెంబరు.1 సర్వే ప్రారంభించబడును అన్నారు. కావున రైతులు, భూమి యజమానులు, సర్వే నెంబరు.01 పరిధిలో భూమి కలిగివున్న రైతులు యావన్మంది హాజరు కావల్సిందిగా వియ్యపు చిన్నా తెలియజేస్తూ కోరడమైనది.



# పింఛన్లు పంపిణీ చేసిన చోడవరం ఎమ్మెల్యే రాజు

**చోడవరం పెన్ సత్తా మే 01:** స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు చోడవరం పట్టణంలో పింఛన్లు పంపిణీ చేశారు. స్థానిక లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజు మాట్లాడుతూ.... బడుగు బలహీన వర్గాలను ఆదుకున్నది టిడిపి ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.వి.ఎన్.జే ఆంజనేయులు, ఈఓ నారాయణరావు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లునాయుడు, మాజీ ఎంపీపీ గూనూరు పెదబాబు, టిడిపి నాయకులు గూనూరు పెద్ద అచ్చిబాబు, టౌన్ పార్టీ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, యూత్ నాయకులు సకురు కోటేశ్వరరావు, గర్ల్స్ హైస్కూల్ చైర్మన్ గుమ్మాల సత్య సత్తిబాబు, పప్పు శ్రీను, మాదిరెడ్డి జోగినాయుడు, గండి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ లోన్లు పార్టీలకతీతంగా అర్హులకు ఇవ్వాలి బోడ్డేడ లిల్లీ

**మునగపాక పెన్ సత్తా మే 01:** రాష్ట్ర ప్రభుత్వం నెల రోజులు క్రితం కార్పొరేషన్ లోన్స్ నోటిఫికేషన్ విడుదల చేసిందని వాటికి లబ్ధిదారులు అప్లై చేయడం జరిగింది అని లోన్ లను పార్టీలకతీతంగా అందరికి అందజేసి న్యాయం చేయాలి అని వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు బోడ్డేడ లిల్లీ ఎంపీడీఓ కి వినతిపత్రం అందజేశారు. గురువారం ఈ విషయం పై లిల్లీ ఎంపీడీఓ ని కలిసి సమస్యను సమస్యను వివరిస్తూ కార్పొరేషన్ లోన్స్ కి సుమారు గా 160 మంది ఆన్లైన్ లో అప్లై చేయగా, వాటని మండల అధికారులు సమక్షంలో, బ్యాంకు సిబ్బందితో ఇంటర్వ్యూలు జరిపారన్నారు. ఇంటర్వ్యూ లు జరిగిన తర్వాత వాటి సంబందించిన ఎటువంటి సమాచారం లేక, ఎం జరుగుతుందో తెలియక లోన్ లకి అప్లై చేసుకున్న వారు అందరూ వేచి చూస్తున్నారని, కావున అప్లై చేసుకున్న వారి పార్టీ లు చూడకుండా, ట్రాన్సపరెంట్ గా అర్హులైన వారికి, ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన పేర్ల లిస్ట్ కూడా విడుదల చెయ్యమని ఎంపీడీఓ కి వివరిస్తూ బోడ్డేడ లిల్లీ వినతిపత్రం అందజేశారు.



# ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను ఘనంగా నిర్వహించిన సిఐటియు

**పరవాడ పెన్ సత్తా మే 01:** సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మే డే మండలంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఫార్మా సిటీలో విజయశ్రీ స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు జెండాను సీనియర్ నాయకులు కృష్ణ ఆవిష్కరించారు. బైకాన్ స్టాప్ అండ్ వర్కర్ యూనియన్ సిఐటియు జెండాను యూనియన్ నాయకులు బాబురావు ఆవిష్కరించారు. ఐఓసీ వద్ద ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కర్రి పోతు నాయుడు సిఐటియు జెండా ఆవిష్కరించారు. సింహాద్రి జంక్షన్లో ముఠా వర్కర్స్ సిఐటియు జెండాను నాగప్పరావు ఆవిష్కరించారు. రాంకీ ఎస్సీ జడ్ వద్ద సిఐటియు జెండాను యూనియన్ నాయకులు ఎస్ శ్రీను ఆవిష్కరించారు. కొత్తపాలెం మఠ వర్కర్స్ యూనియన్ సిఐటియు జెండాని కే.రమణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల ప్రాణ త్యాగాలతో 8 గంటల పని దినాన్ని సాధించిన ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే కార్మికుల సాధించుకున్నారని తెలిపారు. కేంద్రంలో బిజెపి మోదీ ప్రభుత్వం దొంగ చాటుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్స్ కింద మార్చి, వాటిని అమలు చేయడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసిందని, దీనిని నిరసిస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక, రైతు సంఘాలు మే 20 తేదీన దేశవ్యాప్త సమ్మెకు పిలుపు నిచ్చాయి. ఈ చట్టాలు అమలు జరిగితే ఇప్పుడున్న కార్మిక హక్కులు ఉండవని, ప్రైవేటీకరణ, కాంట్రాక్టు పద్ధతిలో అతి తక్కువ జీతాలతో పని చేయడం పని భద్రత లేకపోవడం వంటి అనేక సమస్యలతో కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు గురవుతారన్నారు. ఈ లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా జరిగే సమ్మెలో కార్మికులందరిలో ప్రచారం నిర్వహించి, పరవాడ మండలంలో 25 సెంటర్లో మేడే నిర్వహించినట్లు గనిశెట్ట తెలిపారు. ఎన్ టి పి సి వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నాయకులు వెంకటేశ్వర నాయక్ ఆధ్వర్యంలో మే డే కార్యక్రమాన్ని నిర్వహించారు. వాడచీపురుపల్లి ముఠా వర్కర్ యూనియన్ నాయకులు సన్ని బాబు జెండా ఆవిష్కరించారు. వాడు చీపురుపల్లి ఆటో యూనియన్ జండాను యూనియన్ నాయకులు బాషా ఆవిష్కరించారు. తిక్కవానిపాలెంలో ఆటో యూనియన్ నాయకుడు సోమేశ్ సిఐటియు జెండాను ఆవిష్కరించారు . గీతాంజలి నగర్ ఆటో యూనియన్ నాయకులు డి చంద్ర రావు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. పరవాడ. సినిమా హాల్ జంక్షన్లో ముఠా యూనియన్ నాయకులు జి అప్పారావు జెండా ఆవిష్కరించారు. సబ్ స్టేషన్ లో ముఠా యూనియన్ నాయకుడు వెంకన్న జెండా ఆవిష్కరించారు. పరవాడ గ్రామంలో సిఐటియు జెండాను ముఠా ఆటో కార్మికులు ఆధ్వర్యంలో జరిగింది. ఎమ్మార్వో జంక్షన్లో సిఐటియు జెండాను సిఐటియు సీనియర్ నాయకులు వై బాబురావు ఆవిష్కరించారు. అనంతరం మేడే విజయవంతం చేయాలని, మేడే వర్థిల్లాలి అని, ఈ నెల 20 న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని నినాదాలు చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి మాణిక్యం ఆర్ శంకరరావు, మండల కన్వీనర్ ఎం రమణి పాల్గొన్నారు. లంకెలపాలెం లో మేడే సిఐటియు ఆధ్వర్యంలో లంకెలపాలెం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మేడే సిఐటియుజెండాను ఆవిష్కరించారు. ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కే వెంకట్రావు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. లంకెలపాలెం మార్బుల్, వ్యాన్ డ్రైవర్లు ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. మినీ వ్యాన్ డ్రైవర్లు లంకెలపాలెం బ్రిడ్జి వద్ద సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు నజీర్ మాట్లాడుతూ కార్మికుల పోరాడి సాధించుకున్న హక్కులు కాపాడుకోవడానికి కార్మికుల ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బద్ధపు.శ్రీను, రమణ, కనకారావు, రమేష్, ఎస్ సంతోష్, లక్ష్మణ్, ఎస్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.






# గోవాడ వెంకన్న ఆలయములో పెండ్లి రాట

**- 2 నుండి 13 వరకు కళ్యాణ మహోత్సవాలు**

**చోడవరం పెన్ సత్తా మే 01:** చోడవరం చక్కెర కర్మాగారం కోర్టర్స్ లో ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ మహోత్సవం పెళ్లి రాట మహోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు జిటి ఆచార్యులు హ్యాపీ మేనేజర్ డైరెక్టర్ వి.ఎస్ నాయుడుచే ప్రత్యేక పూజలు జరిపించి పెండ్లి రాట వేయించారు. ఈనెల 2 నుండి శుక్రవారం 13 వరకు కళ్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నెల 8న సాయంత్రం 6 నుండి శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ యూనియన్ నాయకులు కే.వి.వి.ఎస్ భాస్కరరావు, సెక్షన్ అధికారులు రవి, వర్మ, టి.శ్రీనివాసరాజు, రామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.



# రూ 2 కోట్లతో చోడవరంలో శ్రామిక శక్తి భవనం

**- ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్.ఎస్ రాజు**

**చోడవరం పెన్ సత్తా మే 01:** అన్ని రంగాల కార్మికుల కోసం చోడవరంలో రూ 2 కోట్లతో శ్రామిక శక్తి భవనాన్ని నిర్మిస్తామని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు అన్నారు. భవన నిర్మాణ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేయగా రూ 2 కోట్లతో శ్రామిక శక్తి భవనంను నిర్మిస్తామని ముందుగా రూ 50 లక్షలు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు కొసర తాతారావు, వీరబాబు, ఆకుల దేముడు, అత్తింశెట్టి గౌరీనాయుడు, పెమ్మే బాబ్జి, గొర్లె సింహాచలం నాయుడు, పాము నాగేశ్వరరావు, సీత ముసలినాయుడు భారీగా కార్మికులు పాల్గొన్నారు.



# ఘనంగా మేడే వేడుకలు

**చోడవరం పెన్ సత్తా మే 01:** సిఐటియు ఆధ్వర్యంలో చోడవరంలో ఘనంగా మే డే వేడుకలు నిర్వహించారు. మే డే పతాకావిష్కరణలు, కార్మిక ప్రదర్శనలు ఘనంగా జరిపారు. సిఐటియు ఆధ్వర్యంలో ఎంఈఓ ఆఫీసు నుండి మధ్యాహ్న భోజన పథకం, ఆశ, అంగన్వాడి కార్మికులు, కార్మిక సంఘాలు ర్యాలీగా కొత్తూరు జంక్షన్ చేరుకొని అక్కడ మానవహారం జరిపి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును తీవ్రంగా దుయ్యబట్టారు. కార్మికుల హక్కులను కాపాడాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి, ఆశ కార్యకర్తల సంఘం నాయకులు కె.వరలక్ష్మి, బొద్దాన రామలక్ష్మి, ఎల్ఐసి యూనియన్ నాయకులు వై.లోవరాజు, ఉపాధ్యాయ సంఘం నాయకులు చిన్నబ్బాయి, గోవిందు మాస్టారు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

**ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో....** యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చోడవరం కరెంట్ ఆఫీస్ వద్ద యూనియన్ రాష్ట్ర ఉపాధ్యాయులు వేపాడ సత్యనారాయణ జెండాను ఎగరవేసి మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ చంద్రశేఖర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో.....** సిపిఐ నాయకులు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో చోడవరంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్ల్ మార్క్స్ సిద్ధాంతాల మేరకు పోరాటం కొనసాగితే మాత్రమే కార్మికుల బానిసత్వం తీరుతుందని అన్నారు. కార్మికుల కనీస అవసరాలను తీర్చకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరపవల్సి వస్తుందని హెచ్చరించారు.

**సిపిఎం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ....** దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సేవా కార్యక్రమాల్లో భాగంగా మజ్జిగ పంపిణీ చేశారు.





# ఘనంగా నెహ్రూ జన్మదిన వేడుకలు

**చోడవరం పెన్ సత్తా మే 01:** స్థానిక వైసిపి నాయకులు ఓరుగంటి నెహ్రూ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చోడవరం లోని వైసీపీ నాయకులు ఆయన పేరిట పూజలు జరిపించి, కేకు కట్ చేయించి స్వీట్లు కేకు అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జ్యోతుల రమేష్, కే.గౌరీ శంకర్, గూనూరు రాజు, చిటికెల నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి తీర్థం పుచ్చుకున్న ధర్మవరం వైసీపీ సీనియర్ నాయకులు

**- ప్రజాస్వామ్యాన్ని అవమానించేవారికి ఈ రాష్ట్రంలోనే కాదు ఈ దేశంలో కూడా చోటు లేదు**

**- కేతిరెడ్డి రాజకీయాలకు అర్హత లేని వ్యక్తి**

**- మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ హరీష్ బాబు ఘాటు విమర్శ**

**ధర్మవరం, పెన్ సత్తా మే 01:** ధర్మవరం పట్టణంలోని 10వ వార్డుకు చెందిన వైసీపీ సీనియర్ నాయకులు వడ్డే శిన్,బోయ నరసింహలు తమ మిత్రబృందంతో కలిసి గురువారం భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతించారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, కేంద్రం మరియు రాష్ట్రంలోని బీజేపీ నాయకత్వం ప్రజలకు అనేక అభివృద్ధి పథకాలను అందిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గం లో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో డయాలసిస్ సెంటర్ స్థాపన, గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం ధర్మవరం పట్టణ అభివృద్ధికి రూ.3 కోట్ల ప్రత్యేక నిధుల సమీకరణ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ప్రత్యక్ష లాభాలను అందిస్తున్నారని వివరించారు.ఇక గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనం అవడం జరిగింది.కానీ ఇప్పుడు ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్థిక వ్యవస్థను స్థిరపరచే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందని హరీష్ బాబు తెలిపారు.భారత ప్రధాని నరేంద్ర మోదీ సహకారం అమూల్యమైందని కొనియాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వ్యవహారి శైలిపై హరీష్ బాబు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ధర్మవరం ను అభివృద్ధి చేయలేని నాయకులను ప్రజలు తిరస్కరించారు. అయినప్పటికీ తాను ఎమ్మెల్యే అని చెప్పుకోవడం ప్రజాస్వామ్యంపై అవమానంగా ఉంది.నీవు రాజకీయాలలో కొనసాగేందుకు అర్హత లేని వ్యక్తివి అంటూ మండిపడ్డారు. సోషల్ మీడియాలో తాను ఎమ్మెల్యే అనిపించుకోవడం దురుద్దేశపూరితమని, ప్రజల తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని హరీష్ బాబు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అంబటి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబిలేసు, రూరల్ అధ్యక్షులు చంద్ర, మైనార్టీ నాయకులు నబి రసూల్, కృష్ణాపురం జమీర్, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, కుంచూపు నారప్ప, భక్తవత్సల నాయుడు, బోయ లింగమయ్య (బ్రదర్స్), మహిళా నాయకురాలు రాధమ్మ, నాగరత్నమ్మ, మహాలక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# టిఎన్టియుసి ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం

**గాజువాక పెన్ సత్తా మే 01:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా పెదగంట్యాడ జంక్షన్ లో స్టీల్ టిఎన్టియుసి ఆధ్వర్యంలో మేడే సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం భారతదేశంలో మొదటి సారిగా 1923లో కలకత్తాలో జరుపుకోవడం జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మేడేను అనేక దేశాల్లో సెలవు దినముగా లేదా ఒక ప్రత్యేక రోజుగా జరుపుకుంటారన్నారు. కొన్ని దేశాలలో సైనిక ప్రదర్శనలు, శ్రామిక శక్తి కవాతులు కలిగే ప్రదర్శన చేస్తుంటారన్నారు. మే డే సందర్భంగా కార్మిక హక్కులు, న్యాయమైన వేతనం, మంచి పని పరిస్థితుల కోసం పోరాడుతున్న కార్మికుల మద్దతు తెలియజేస్తుందని, అలాగే ఇది కార్మిక ఉద్యమం యొక్క చరిత్రక పోరాటాలను, విజయాలను గుర్తు చేస్తుంది అని అన్నారు. అలాగే విశాఖ ఉక్కు లో టిఎన్టియుసిని బలోపేతం దిశగా ప్రతి కార్యకర్త అహర్నిశలు కష్టపడాలని ప్లాంట్ ఉత్పత్తి ఉత్పాదికల్లో ముందుండే నడిపించాలని కార్మికులను కోరారు. యూనియన్ అధ్యక్షుడు గుమ్మడి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ పురోగతిలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విశాఖ ఉక్కు ను గతంలో బిఐఎఫ్ ఆర్ కు వెళ్ళినప్పుడు కాపాడింది మరలా ఇప్పుడు కూడా ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారద్యంలో, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సహకారంతో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో ప్లాంట్ కాపాడిన ఘనత వారికే దక్కుతుందని అన్నారు. అలాగే ప్లాంట్ ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో కీలక పాత్ర పోషించిన ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి, జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, పార్లమెంటు సభ్యులు భరత్ కి స్టీల్ టిఎన్టియుసి తరపున ప్రత్యేకంగా శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో స్టీల్ టిఎన్టియుసి ఉపాధ్యక్షులు పెద్దడ సోమనాయుడు, జి ఆంజనేయులు, సామోజు ఆచారి, గంప కుటుంబ రావు, కోన సోమినాయుడు, కే రవి కుమార్, బడే చిన్నారావు, సీరపు అప్పారావు, సునీల్, మొల్లి రమేష్, కొల్లి శివ నాగేశ్వర రావు, నంబారు చిన్నదేముడు, మొల్లి చిన్నోడు, వియ్యపు అప్పలరాజు, వియ్యపు అప్పల నాయుడు, పంచదారల పెంటారావు, నామాల శ్రీకాంత్, కోన అప్పలరాజు, వియ్యపు కొండబాబు, కోన రమణ, నమ్మి చిన్నారావు, దొమ్మేటి పెరుమాళ్ళు, మొల్లి దేవా, దువ్వి శ్రీనివాస్, ఉరుకూటి, చిన్నవంగలపూడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గమాంబను దర్శించు కున్న అమర్నాథ్

**పరవాడ పెన్ సత్తా మే 01:** మండలం లోని పెదమూషిడివాడ పంచాయతీ గండివానిపాలెం గ్రామంలో దుర్గమాంబ పండుగ మహోత్సవ సందర్భంగా మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా వై.సి.పి పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, రాష్ట్ర సీఈసీ సభ్యులు పయిల శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామానికి విచ్చేసిన సందర్భంగా వై.సి.పి జిల్లా యువజన విభాగం కార్యదర్శి నందవరపు శ్రీను స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ ఈ పండుగ మహోత్సవ సందర్భంగా తమను ఆహ్వానించి నందుకు, అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అమ్మవారి చల్లని చూపు ఈ ప్రాంత ప్రజల పై ఎల్లప్పుడూ ఉండాలని, సుభిక్షంగా ఆనందంగా ఉండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.సి.పి నాయకులు గండి రవి కుమార్, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, గొర్లివాన్నిపాలెం ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు, వై.సి.పి నాయకులు పయిల అప్పల నాయుడు, బొద్దపు చిన్నారావు, యలమర్తి బుజ్జి, వై.సి.పి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# పెదముషిదివాడలో అక్రమాల పై చర్యలేవి?

**- సీసీఎల్ ఫిర్యాదులను లెక్క చేయని రెవెన్యూ అధికారులు**

**- కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం**

**- రెవెన్యూ అధికారుల తీరు పై తీవ్ర ఆరోపణలు**




**పరవాడ పెన్ సత్తా మే 01:** అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా చర్యలు తప్పవు. సొంత పార్టీ వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు, ఇదీ తరచూ ఏపీ సీఎం, డిప్యూటీ సీఎం నుంచి వచ్చే హెచ్చరికలు. కానీ అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెద ముషిడివాడ పంచాయతీలో మాత్రం ఆ హెచ్చరికలు నీటి మూతలుగానే మిగిలిపోతున్నాయి. ఓ పక్క ఈ పంచాయతీలో అక్రమాలు విచ్చల విడిగా కొనసాగుతున్నాయి. ఆరేళ్ల క్రితం అప్పటి వైసీపీ ప్రభుత్వంలో మొదలైన అక్రమాలు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం లో అంతకు రెట్టింపయ్యాయి. అడ్డదారుల్లో అక్రమ సంపాదనకు తెరతీసిన కొందరు అక్రమార్కులు గెడ్డలు, వాగులు, చెరువులు, కొండ బంజరుల వంటి విలువైన వందల ఎకరాలు ప్రభుత్వ ఆస్తులను కాజేసారు. వీటి పై అటు తహశీల్దారుతో పాటు ప్రజా సమస్యల పరిష్కార వేదికలోను, చివరకు సీసీఎల్ లోనూ వందల కొద్దీ పిర్యాదులున్నాయి. అయినప్పటికీ అధికారుల నుంచి ఎలాంటి చర్యలు కనిపించలేదు. అధికారులు కూడా ఆక్రమణలకు పాల్పడుతున్న అక్రమార్కులకే కొమ్ముకాస్తూ వస్తున్నారు. అటు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోద్కైన ఫిర్యాదులతో పాటు సీసీఎల్ నమోద్కైన ఫిర్యాదులను సైతం చివరకు దొంగ చేతికే తాళాలు ఇచ్చినట్టు ఉన్నతాధికారులు కూడా వాటిని రెవెన్యూ అధికారులకే పంపడంతో మళ్లీ కథ మొదటికే వస్తోంది. ఒక పక్క స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కూడా అక్రమాలు జరగనివ్వం అని పదే పదే చెబుతున్నప్పటికీ రెవిన్యూ అధికారులు మాత్రం అందుకు ఏమాత్రం సహకరించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మరో పక్క ఈ పంచాయతీలో ఎంత స్థాయిలో అక్రమాలు జరిగితే, అంతే ఫలం కూడా ఉంటుందని, ఈ రెవెన్యూలో విధులు నిర్వహించే అధికారులే చెబుతూ ఉంటారు. భూ కబ్జా దారుల నుంచి పొందే అక్రమ ఫలాల కోసం కింది స్థాయి నుంచి పై స్థాయి వరకూ అధికారులు ప్రాకులాడుతూ ఉంటారన్న ఆరోపణలు లేకపోలేదు. ఈ కారణంగానే అక్రమార్కులు బరితెగిస్తున్నారు. అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను పైతం తొలగించి కబ్జాలకు పాల్పడ్డమే కాకుండా పిర్యాదు దారుల పై ఎదురు దాడులకు దిగుతున్నారు. ముఖ్యంగా ఇదే రివెన్యూలో సర్వే నెంబర్ 152 లోని గెడ్డ కబ్జాకు గురవగా పలు పిర్యాదుల నేపద్యంలో అప్పటి రెవెన్యూ అదికారులు అందులో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసారు. అయితే నెల రోజులు గడవక ముందే కబ్జాదారులు అక్కడ హెచ్చరిక బోర్డును పీకేసి తిరిగి నిర్మాణం కొనసాగించారు. అది కూడా ఓ కమర్షియల్ భవనం కావడం విశేషం. కాగా దీని పై మళ్ళీ రెవెన్యూ అదికారులకు పిర్యాదు ఇచ్చినప్పటికీ వారు పట్టించుకోకపోవడంతో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పిర్యాదు నమోదయింది. దీంతో జిల్లా ఉన్నతాదికారుల ఆధేశాల మేరకు రెవెన్యూ అధికారులు మరోసారి అందులో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసారు. కానీ కబ్జాదారుల పై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అయితే వారం రోజులు తిరగకముందే ఆ హెచ్చరిక బోర్డు కనిపించకుండా అడ్డుగా ఆ కమర్షియల్ భవన నిర్మాణంకు చెందిన ప్రచార ఫ్లెక్సీని ఏర్పాటు చేసారు. ఇలా పదే పదే హెచ్చరిక బోర్డును తొలగించి పాల్పడుతూ బరితెగిస్తున్నప్పటికీ అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటి కైనా అదికారులు సక్రమంగా వ్యవహరించి ఆ కబ్జాదారుల పై ల్యాండ్ గ్రాబింగ్ కేసు నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



## ఉత్తర కొరియా, రష్యాల మధ్య మొదటి రోడ్డు వంతెన నిర్మాణం ప్రారంభం



**మాస్కో :** ఉత్తర కొరియా, రష్యాల మధ్య మొదటి రోడ్ లింక్ నిర్మాణాన్ని ప్రారంభించినట్లు ఇరు దేశాలు గురువారం ప్రకటించాయి. సరిహద్దు నది పై వంతెనను నిర్మించడం పధాన అభివృద్ధి పరిణామమని, దీనివల్ల ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత విస్తరిస్తాయని రెండు దేశాలు పేర్కొన్నాయి. వీడియో లింక్ ద్వారా ఇరు దేశాల ప్రధానులు పాక్ థె సాంగ్, మిఖాయిల్ మిషుస్తిన్‌లు ఈ కార్యక్రమంలో పాల్గన్నారని మీడియా వర్గాలు తెలిపాయి. ద్వైపాక్షిక సంబంధాలలో ఈ వంతెన నిర్మాణమనేది ఒక చారిత్రక కట్టడంగా గుర్తుండిపోతుందని పాక్ థేసాంగ్ వ్యాఖ్యానించగా, రష్యా –ఉత్తర కొరియా సంబంధాలకు ఇది ఒక మైలురాయి వంటిదని మిఖాయిల్ వ్యాఖ్యానించారు. గురువారం ఇరు దేశాలు వాటి సరిహద్దు నగరాల్లో ఈ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించాయి. కిలోమీటరు పొడవు వుండే ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని ఏడాదిన్నరలోగా పూర్తి చేయాలని భావిస్తున్నట్లు ఇరు దేశాలు తెలిపాయి. ఈ బ్రిడ్జి, ఇరు దేశాల ప్రజల మధ్య దూరాన్ని తగ్గించడంతో పాటు పర్యాటకాన్ని కూడా వ్యాప్తి చేస్తుందని తెలిపాయి. ఇప్పటికే ఇరు దేశాలను కలుపుతూ ఒక రైల్వే బ్రిడ్జి వుండగా, వైమానిక సేవలు కూడా కొనసాగుతున్నాయి. రష్యా మరియు చైనాల మధ్య ఉత్తరకొరియా సరిహద్దుల వెంబడి ప్రవహించే తుమెన్ నదిపై ఆటోమొబైల్స్ కోసం వంతెనను నిర్మించడానికి ఇరు దేశాలు గతేడాది జూన్‌లో అంగీకరించాయి.

# ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో భారీ ర్యాలీ

**ధర్మవరం పెన్ సత్తా మే 01:** పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో మే డే సందర్భంగా కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ధర్మవరం మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు. జేవీ రమణ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ జయ చంద్ర రెడ్డి, జె వి వి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆదిశేషు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న చేనేత కార్మిక సంఘం నాయకులు ఎస్ హెచ్ భాష, సి ఐ టి యు నాయకులు టి అయుబ్ ఖాన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున, అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి డి చంద్రకళ, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ఏం బాబు, ముకుంద, బొగ్గు నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా అనేక వందలాది మంది ప్రాణాలు అర్పించి జైలుకు వెళ్లి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి తూట్లు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు తీసుకొని వస్తున్నదని, కార్మికులకు సంబంధించిన 29 చట్టాలను కేవలం నాలుగు కార్మిక కోడ్ లుగా కుధిస్తున్నదని అన్నారు. ఈ చట్టాల వలన కార్మికుల హక్కులు కాలరాస్తున్నరని, కనీస వేతన చట్టం అమలయ్య పరిస్థితి ఉండదని, ఎనిమిది గంటల పని దినం ఉండదని, కార్మిక సమస్యల కోసం నిరంతర పోరాటాలు కొనసాగించాలని, మే 20 తారీకున కార్మిక హక్కుల కోసం 4 లేబర్ చట్టాలు రద్దు కోసం దేశవ్యాప్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించ బోతున్నామని ప్రతి కార్మికుడు ఆ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్రం ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొని వచ్చే విధంగా మన పోరాటాలు నిర్వహించి, కార్మిక హక్కులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్ ఆదినారాయణ, హైదర్ వలీ, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు లక్ష్మీ ఓబులేసు, చెన్నకేశవులు, ప్రసాద్, పుల్లన్న, శ్రీరాములు, పెద్దక్క, అంగన్వాడి నాయకురాలు దీన పోతక్క, సరస్వతి, సునీత, ప్రభుత్వ పాఠశాల నాయకులు ఎస్ నాగవేణి, ఐ లక్ష్మీదేవి, చేనేత కార్మిక సంఘం నాయకులు వెంకటస్వామి, దస్తగిరి, అనిల్, బారీ ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.




# మతం మారితే ఎస్‌సి హెూదా రద్దు

**అమరావతి పెన్ సత్తా :** షెడ్యూల్డ్ కులాల (ఎస్సి) వ్యక్తులు క్రైస్తవ మతం లోకి మారిన రోజునే వారి ఎస్సి హెూదా రద్దవుతుందని హైకోర్టు తేల్చి చెప్పింది. ఎస్సి, ఎస్టి చట్టం కింద లభించే హక్కులు ఉండవని చెప్పింది. క్రైస్తవ మతం లోకి మారిన వారు ఎస్సి, ఎస్టి చట్టం ద్వారా రక్షణ కావాలని కనీసం పోలీసులకు కూడా ఫిర్యాదు కూడా చేయలేరని చెప్పింది. ఒకవేళ ఆ విధంగా కేసు పెట్టినప్పటికీ అది చెల్లుబాటు కాదని స్పష్టం చేసింది. ఎస్సి, ఎస్టిలకు రక్షణ కల్పించేందుకు ఎస్సి, ఎస్టి అత్యాచారాల నిరోధక చట్టాన్ని తీసుకొచ్చారని గుర్తు చేసింది. క్రైస్తవ మతం లోకి మారి పాస్టర్‌గా కొనసాగుతున్న చింతాడ ఆనంద్ అనే ఓ వ్యక్తి ఎస్సి, ఎస్టి చట్టం కింద కొందరి పై ఫిర్యాదు చేయడాన్ని ఆక్షేపించింది. ఆ చట్టాన్ని పాస్టర్ దుర్వినియోగం చేశారని తప్పు పట్టింది. ఆ పాస్టర్ ఫిర్యాదు మేరకు పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేసింది. ఆనంద్ క్రైస్తవ మతం లోకి మారి గత పదేళ్లుగా పాస్టర్‌గా కొనసాగుతున్నట్లు సాక్షులు వాంగ్మూలాలు ఇచ్చారని, దీంతో అతను ఎస్సి కాదని జస్టిస్ నూనెపల్లి హరినాథ్ బుధవారం తీర్పు వెలువరించారు. అక్కాల రామిరెడ్డి, మరి కొందరు కులం పేరుతో దూషించారని, వీరి పై ఎస్సి, ఎస్టి చట్టం కింద కేసు పెట్టాలని గుంటూరు జిల్లా, పిట్లవానిపాళెం మండలం, కొత్త పాళెంకు చెందిన పాస్టర్ చింతాడ ఆనంద్ 2021 జనవరిలో చందోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసును కొట్టేయాలంటూ రామిరెడ్డి ఇతరులు దాఖలు చేసుకున్న పిటిషన్ విచారించిన న్యాయ మూర్తి పై విధంగా కీలక తీర్పు వెలువరించారు. తాను పాస్టర్ గా చేస్తున్నట్టు ఫిర్యాదుదారుడే స్వయంగా చెప్పారని తెలిపారు.




# సభ్యత్వం కిట్స్ ను జనసైనికులు అందించిన నాయకులు

**పలాస పెన్ సత్తా మే 01:** పలాస నియోజకవర్గం, పలాస మండలం, కేదారిపురం పంచాయతీ కంబిరిగాం గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న జన సైనికులకు, వీరామహిళలకు కిట్స్ ను అందించిన ఆంధ్రప్రదేశ్ ప్రచార కమిటీ జిల్లా కో ఆర్డినేటర్ అనిల్ కంచరణ, జిల్లా కార్యదర్శి మజ్జి భాస్కర రావు. క్రియాశీల మెంబెర్స్ కి కిట్స్ అందించిన తరువాత క్రియాశీల సభ్యత్వం తీసుకోవడం వలన ప్రయోజనాలను జనసేన కార్యకర్తలకు వివరించడం జరిగింది. క్రియ వాలంటీర్స్ ను మా వద్దకు పంపి కిట్స్ ను తమకు అందేవిధంగా చేసినందుకు క్రియ మెంబెర్స్ అందరూ కూడా పవన్ కళ్యాణ్ కి ధన్యవాదములు తెలియజేసారు. ఇ కార్యక్రమంలో పలాస మండలం నాయకులు హనుమంతు జనార్దన్, రుంకు తరకేశ్వర రావు, పలాస నియోజకవర్గం ఐటీ కో ఆర్డినేటర్ సురేష్ ఆగారు, జనసైనికులు, వీరమహిళలు పాల్గున్నారు.



# చలపతిరావు ని కలిసిన కోట్ని బాలాజీ

**అనకాపల్లి పెన్ సత్తా మే 01:** మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ, మాజీ శాసనసభ్యులు పప్పల చలపతిరావు ని వారి స్వగ్రహం నందు మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు పొందిన విశాఖ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ.



# కళ్లు చెదిరే జిఎస్‌టి వసూళ్లు

**- ఏప్రిల్‌లో రూ.2.37 లక్షల కోట్లు**
**- ప్రభుత్వాలకు ఆల్‌టైం రికార్డ్ రాబడి**
**- ఎపిలో తగ్గుదల**

**న్యూఢిల్లీ :** దేశంలో రికార్డ్ స్థాయిలో అమాంతం పెరిగిన పన్ను వసూళ్లు ప్రభుత్వ ఖజానాను నింపివేస్తున్నాయి. ఇది వరకు ఎప్పుడూ లేని విధంగా ప్రస్తుత ఏడాది ఏప్రిల్‌లో వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లు రూ.2.37 లక్షల కోట్ల మార్క్‌ను చేరినట్లు గురువారం కేంద్ర ప్రభుత్వం గణంకాలను వెల్లడించింది. గతేడాది ఇదే నెల వసూళ్లతో పోల్చితే 12.6 శాతం పెరుగుదల నమోదయ్యిందని తెలిపింది. దీంతో ప్రజలపై అమలు చేస్తోన్న హెచ్చు పన్నులు సర్కార్ ఖజానాను గలగలలాడేలా చేస్తోన్నాయని స్పష్టమవుతోంది. 2024 ఇదే ఏప్రిల్‌లో రూ.2.10 లక్షల కోట్ల జిఎస్‌టి వసూళ్లయ్యింది. ఇప్పటి వరకు ఇదే అత్యధికం కాగా.. తాజాగా ఆ రికార్డు ఈ ఏడాది తుడుచుకుపెట్టుకుపోయింది. జిఎస్‌టి విధానాన్ని 2017 జులై నుంచి అమల్లోకి తెచ్చిన తర్వాత అత్యధిక వసూళ్లలో ఏప్రిల్ 2025 నిలిచిందని ఆర్థిక శాఖ వర్గాలు తెలిపాయి. తొలి సారి రూ.92వేల కోట్లతో ప్రారంభమైన జిఎస్‌టి వసూళ్లతో పోల్చితే.. ఆరేళ్లలోనే రెండున్నర రెట్ల మేర పెరగడం విశేషం. ఈ ఏడాది మార్చిలో రూ.1.96 లక్షల కోట్ల జిఎస్‌టి వసూళ్లయ్యింది. గడిచిన ఏప్రిల్ నెల మొత్తం వసూళ్లలో దేశీయ లావాదేవీలు 10.7 శాతం పెరిగి రూ.1.9 లక్షల కోట్లకు చేరాయి. దిగుమతైన వస్తువులపె జిఎస్‌టి ఆదాయం 20.8 శాతం వృద్ధితో రూ.46,913 కోట్లకు పెరిగింది. రీ.27,341 కోట్ల రిఫండ్లు జారీ అనంతరం నికర జిఎస్‌టి వసూళు రూ.2.09 లక్షల కోట్లుగా చోటు చేసుకున్నాయి. 2018 ఏప్రిల్‌లో తొలిసారి జిఎస్‌టి వసూళ్లు రూ.1లక్ష కోట్లు దాటాయి. తొలిసారి 2024 ఏప్రిల్‌లో పన్ను వసూళ్లు రూ.2 లక్షల కోట్లు మార్కు దాటింది. ఏప్రిల్ 2025లో తెలుగు రాష్ట్రాల్లో మిశ్రమ పన్ను వసూళ్లు నమోదయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో తగ్గగా.. తెలంగాణలో జిఎస్‌టి రాబడి పెరిగింది. తెలంగాణలో 12 శాతం వృద్ధితో రూ.6,983 కోట్ల జిఎస్‌టి వసూళ్లు జరిగాయి. గతేడాది ఇదే ఏప్రిల్‌లో రూ.6,236 కోట్లుగా నమోదయ్యాయి. కాగా.. గడిచిన నెలలో ఆంధ్రప్రదేశ్‌లో జిఎస్‌టి వసూళ్లు 3 శాతం తగ్గి రూ.4,686 కోట్లకు పరిమితమయ్యాయి. 2024 ఇదే నెలలో ఎపిలో రూ.4,850 కోట్ల జిఎస్‌టి వసూళ్లయ్యింది.




# కాఫీ విత్ వైసిపి క్యాడర్ కార్యక్రమంలో ఉషశ్రీ చరణ్

**పెనుకొండ పెన్ సత్తా మే 01:** దుద్దె బండ గ్రామంలో కాఫీ విత్ వైసిపి క్యాడర్ కార్యక్రమంను నిర్వహించి గ్రామ ప్రజలను పలకరించిన మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్. గురువారము శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ మండలం లోని దుద్దే బండ గ్రామం నందు ఉదయమే గ్రామం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామం మొత్తం ప్రతి గడపగడపకు వెళ్లి గుడ్ మార్నింగ్ అని ప్రతి ఒక్కరిని పలకరిస్తూ కార్యక్రమం నిర్వహించారు. నాడు జగన్ ప్రభుత్వం లో చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తూ, నేడు ఈ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు మరిచి, రాష్ట్రాన్ని దోచడమే తప్ప, ప్రజలకూ చేసింది ఏమి లేదు అని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరిని నమ్మించి మోసం చేసిందని, ఇలాంటి చేతకాని హామీలు ఇచ్చిన చంద్రబాబుని నమ్మి మోసపోకండి అని, ప్రతి ఒక్కరికి వివరిస్తున్న కే.వి. ఉషశ్రీ చరణ్, చరణ్ రెడ్డి, రాష్ట్ర వైసీపీ వాల్మీకి విభాగ సెల్ అధ్యక్షుడు పొగాకు రామచంద్ర, పెనుకొండ మండల ప్రజా ప్రతినిధులు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దుద్దే బండ గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# సీనియర్ సిటిజన్ హెూమ్ భారత రాష్ట్రపతిచే వర్చువల్ గా ప్రారంభోత్సవం

**అనకాపల్లి, పెన్ సత్తా, మే 01:** కశింకోట మండలం జి.భీమవరం గ్రామంలో పావని సొసైటీ ఫర్ ది మల్టిపుల్ హ్యాండి క్యాప్డ్ అండ్ స్పాస్టిక్స్ వారు నిర్వహిస్తున్న సీనియర్ సిటిజన్ హెూమ్ ను భారత రాష్ట్రపతి వర్చువల్ గా మే 2 వ తేది శు క్రవారం ప్రారంభిస్తారని విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్దుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు బి.ఆశయ్య తెలిపారు. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మే 2, 2025న సీనియర్ సిటిజన్ల రోజును జరుపుకోవడానికి, వారిని గౌరవించు కోవడానికి ఏజింగ్ విత్ డిగ్నిటీ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ఈ కార్యక్రముం న్యూ దిల్లీ లోని రాష్ట్రపతి భవన్ లో గౌరవనీయ భారత రాష్ట్రపతి సమక్షంలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లోని అనకాపల్లి జిల్లా, కశింకోట మండలం, జి.భీమవరంలో పావని సొసైటీ ఫర్ ది మల్టిపుల్ హ్యాండి క్యాప్డ్ అండ్ స్పాస్టిక్స్ వారు నిర్వహిస్తున్న సీనియర్ సిటిజన్ హెూమ్ యొక్క వర్చువల్ ప్రారంభోత్సవం మే 2, 2025న ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00 గంటల మధ్య న్యూ దిల్లీ లోని రాష్ట్రపతి భవన్ నుండి జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్దుల సంక్షేమశాఖ సంచాలకులు ఎ. రవిప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, ప్రజా ప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్ పాల్గొంటారని తెలియజేసారు.

# పంతం నెగ్గించుకున్న ట్రంప్

**- ఉక్రెయిన్‌తో కుదిరిన 'ఖనిజ' ఒప్పందం**

**వాషింగ్టన్ :** ఉక్రెయిన్‌పై అనేక వారాల నుంచి అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి చేస్తున్న ఖనిజాల వెలికితీత ఒప్పందంపై ఇరు దేశాలు సంతకం చేశాయి. ఈ విషయాన్ని ఇరు దేశాలు బుధవారం అధికారికంగా ప్రకటించాయి. ఈ ఒప్పందంతో ఉక్రెయిన్‌లో విలువైన ఖనిజాలు, లోహాలను అమెరికా వెలికితీసుకుంటుంది. అదే సమయంలో రష్యాతో సంక్షోభం సమయంలో ఉక్రెయిన్‌కు అమెరికా కొంత మేరకు సహాయం చేస్తుంది. ఈ ఒప్పందాన్ని ఇప్పటి వరకూ యునైటెడ్ స్టేట్స్- ఉక్రెయిన్ రీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ అని ఇరు దేశాలు పిలిచాయి. తాజాగా దీనికి ఆర్థిక ఒప్పందంగా ప్రకటించాయి. ఈ ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ఉక్రెయిన్ ఆర్థిక మంత్రి యులియా స్వైరిడెంకో వాషింగ్టన్‌కు చేరుకున్నారు. బుధవారం రాత్రి వరకూ కూడా ఈ ఒప్పందంపై చర్చలు జరిగాయి. తరువాత ఈ ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధికారులు ప్రకటించారు.

ఉక్రెయిన్‌రష్యా మధ్య దాదాపు మూడేళ్లగా సంక్షోభం నడుస్తోంది. ఉక్రెయిన్‌కు సహాయం చేయడంపై ట్రంప్ అసంతృప్తితో ఉన్నారు. ఉక్రెయిన్‌పై పెట్టిన పెట్టుబడి తిరిగిరావాలని ట్రంప్ కోరుకుంటున్నారు. ఈ ఒప్పందంతో అమెరికా ఉక్రెయిన్‌కు చేసిన సాయం కంటే తిరిగి ఎక్కువ పొందుతుందని పరిశీలకులు భావిస్తున్నారు.



PEN SATTA
Telugu Daily
పెన్ సత్తా
తెలుగు దిన పత్రిక
Anakapalli
02-05-2025

# భారత్‌కు మరో నాలుగు స్వర్ణాలు

## - ముగిసిన ఆసియా అండర్-15, 17 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్

న్యూ ఢిల్లీ: ఆసియా అండర్-15, 17 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత యువ బాక్సర్లు సత్తా చాటారు. గురువారంతో ముగిసిన ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఖాతాలో మరో నాలుగు స్వర్ణ పతకాలు జమ అయ్యాయి. ఈ నాలుగు స్వర్ణ పతకాలు బాలికల విభాగం లోనే దక్కాయి. 46 కి లోల విభాగంలో ఖుషీ చంద్ 3-2పాయింట్ల తేడాతో మంగోలియాకు చెందిన అల్టానుంజుల్‌ను చిత్తుచేసి బంగారు పతకం చేజిక్కించుకుంది. 50 కి లోల విభాగంలో అహనా శర్మ, 54 కి లోల విభాగంలో జన్నత్ ఉజ్బెకిస్తాన్ బాక్సర్లను 5-0 పాయింట్లతో చిత్తుచేశారు. ఇక 80 కిలో లకు పైబడిన విభాగంలో అషికా జోర్డాన్‌కు చెందిన జనాను ఓడించి భారత్‌కు 15 వ స్వర్ణ పతకాన్ని ఖాయం చేసింది. అలాగే అండర్-17 విభాగంలో 60కిలోల విభాగంలో సిమ్రన్‌జీత్ కౌర్, 63 కిలోల విభాగంలో హర్షిక ఫైనల్లో ఓడి రజత పతకాలను దక్కించుకున్నారు. చివరిరోజు భారత్‌కు నాలుగు స్వర్ణ, రెండు రజత పతకాలతో సహా మరో ఐదు కాంస్య పతకాలు దక్కాయి. దీంతో ఈ టోర్నీలో భారత్‌కు దక్కిన పతకాల సంఖ్య 43 కు చేరింది. ఈ క్రమం లోనే భారత్ పతకాల పట్టికలో 2 వ స్థానంలో నిలిచింది. ఇక కజకిస్తాన్ జట్టు అగ్రస్థానంతో, ఉజ్బెకిస్తాన్ జట్టు మూడో స్థానంలో ముగించాయి



# రోహిత్, రికెల్టన్ అర్ధసెంచరీలు

## - రాజస్తాన్ పై ముంబయి ఘన విజయం

జైపూర్: వరుస విజయాలతో ప్రత్యర్థి జట్లకు వణికిస్తున్న ముంబయి జట్టు జైపూర్ లోనూ రాజస్తాన్ పై అదరగొట్టింది. ఓపెనర్లు రోహిత్ శర్మ, రికెల్టన్ అర్ధసెంచరీలకి తోడు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ ధనా ధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 217 పరుగుల భారీ స్కోర్‌ను నమోదు చేసింది. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాజస్తాన్ జట్టు 16.1 ఓవర్లలో 117 పరుగులకే కుప్పకూలింది. బౌల్ట్, కరణ్ శర్మకు మూడేసి, బుమ్రాకు రెండు, దీపక్ చాహర్, హార్దిక్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబయిని ఓపెనర్లు ఆదుకున్నారు. రికెల్టన్(61బీ 38బంతుల్లో 7ఫోర్లు, 3సిక్సర్లు), రోహిత్ శర్మ(53బీ 36 బంతుల్లో 9 ఫోర్లు) అర్ధసెంచరీలతో ఆదుకున్నారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 116 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ జోడీని రాజస్తాన్ బౌలర్ తీక్షణ విడదీశాడు. ఆ తర్వాత కెప్టెన్ రియాన్ పరాగ్, రోహిత్ శర్మను ఔట్ చేయడంతో ముంబయి జట్టు 123 పరుగుల వద్ద రెండో వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత సూర్యకుమార్ యాదవ్(48బీ 23బంతుల్లో 4ఫోర్లు, 3సిక్సర్లు), హార్దిక్(48బీ 23బంతుల్లో 6ఫోర్లు, సిక్సర్) మరో వికెట్ కోల్పోకుండా ఇన్నింగ్స్‌తో చెలరేగారు. వీరు 3 వ వికెట్‌కు ఏకంగా 94 పరుగులు జతచేసి ముంబయి జట్టు 200 కు పైగా పరుగులు చేసేందుకు దోహదపడ్డారు. దీంతో ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి 2 వికెట్ల నష్టానికి 217 పరుగులు చేసింది. రాజస్తాన్ బౌలర్లు తీక్షణ, రియాన్ పరాగ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. భారీ ఛేదనలో భాగంగా రాజస్తాన్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ రెండో బంతికి డకౌట్ కాగా, జైస్వాల్ 13 పరుగులు చేశాడు. లోయర్ ఆర్డర్‌లో ఆర్చర్(30) మినహా మిగిలిన ఏ ఒక్క బౌలర్ రాణించలేకపోయాడు. ఈ గెలుపుతో ముంబయి జట్టు 14పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి ఎగబాకింది. సందీప్ శర్మకు గాయం, రాజస్తాన్ రాయల్స్ పేసర్ సందీప్ శర్మ గాయపడ్డాడు. గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్ సందర్భంగా సందీప్ శర్మ వేలికి తీవ్ర గాయమైందని, ఫీల్డింగ్ చేస్తుండగా అతనికి గాయమైనట్లు ఆ ఫ్రాంచైజీ గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఆ మ్యాచ్‌లో వేలికి గాయమైనా, బౌలింగ్ చేశాడని పేర్కొంది. మ్యాచ్ అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించగా, అతని వేలికి తీవ్రమైనట్లు తేలిందని ఆ ఫ్రాంచైజీ తెలిపింది. దీంతో అతడు ఈ సీజన్ మిగిలిన ఐపిఎల్ మ్యాచ్‌లకు దూరమైనట్లు పేర్కొంది. విఘ్నేష్ స్థానంలో రఘు శర్మకు చోటు, గాయపడ్డ విఘ్నేష్ పుత్తూర్ స్థానంలో రఘు శర్మకు చోటు కల్పిస్తున్నట్లు ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. కేరళకు చెందిన ఎడమచేతివాటం స్పిన్నర్ అయిన రఘు శర్మ.. ముంబయి ఇండియన్స్ ఆడే మిగిలిన ఐపిఎల్ మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించనున్నాడు. రఘు శర్మ కుడిచేతి వాటం లెగ్ బ్రేక్ స్పిన్ బౌలర్. దేశవాళీ సీజన్‌లలో పంజాబ్, పాండిచ్చేరి జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. 11 ఫస్ట్‌క్లాస్ మ్యాచుల్లో 19.59సగటుతో 57వికెట్లు పడగొట్టాడు. ఇందులో 7/56 ఉత్తమ గణాంకం కూడా ఉంది. అలాగే 9 లిస్ట్-ఎ క్రికెట్‌లో 14వికెట్లు తీశాడు. 3 టి 20 ల్లో 3 వికెట్లు పడగొట్టాడు. రఘు శర్మకు ఇదే తొలి ఐపిఎల్ సీజన్ కాగా, విఘ్నేష్ పుత్తూర్ చెన్నై సూపర్‌కింగ్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో మూడు వికెట్లు పడగొట్టాడు. స్కోర్‌బోర్డుబీ ముంబయి ఇండియన్స్ ఇన్నింగ్స్: రికెల్టన్ (బి)తీక్షణ 61, రోహిత్ శర్మ (సి)జైస్వాల్ (బి)రియాన్ పరాగ్ 53, సూర్యకుమార్ యాదవ్ (నాటౌట్) 48, హార్దిక్ పాండ్యా (నాటౌట్) 48, అదనం 7. (20 ఓవర్లలో 2వికెట్ల నష్టానికి) 217పరుగులు. వికెట్ల పతనం: 1/116, 2/123. బౌలింగ్: జోఫ్రా ఆర్చర్ 4-0-42-0, ఫారూఖీ 4-0-54-0, తీక్షణ 4-0-47-1, కార్తికేయ 2-0-22-0, ఆకాశ్ మధ్వాల్ 4-0-39-0, రియాన్ పరాగ్ 2-0-12-1. రాజస్తాన్ రాయల్స్ ఇన్నింగ్స్: జైస్వాల్ (బి)బౌల్ట్ 13, వైభవ్ సూర్యవంశీ (సి)విల్ జాక్స్ (బి)దీపక్ చాహర్ 0, నితీశ్ రాణా (సి)తిలక్ వర్మ (బి)బౌల్ట్ 9, రియాన్ పరాగ్ (సి)రోహిత్ (బి)బుమ్రా 16, ధృవ్ జురెల్ (సి అండ్ బి)కరణ్ శర్మ 11, హెట్‌మైర్ (సి)సూర్యకుమార్ (బి)బుమ్రా 0, శుభమ్ దూబే (సి)బౌల్ట్ (బి)హార్దిక్ పాండ్యా 15, జోఫ్రా ఆర్చర్ (సి)బుమ్రా (బి)బౌల్ట్ 30, తీక్షణ (సి)సూర్యకుమార్ (బి)కరణ్ శర్మ 2, కార్తికేయ (సి)దీపక్ చాహర్ (బి)కరణ్ శర్మ 2, మధ్వాల్ (నాటౌట్) 4, అదనం 15. (16.1ఓవర్లలో ఆలౌట్) 117పరుగులు. వికెట్ల పతనం: 1/1, 2/18, 3/41, 4/47, /47, 6/64, 7/76, 8/87, 9/91, 10/117. బౌలింగ్: దీపక్ చాహర్ 2-0-13-1, ట్రెంట్ బౌల్ట్ 2.1-0-28-3, జస్ప్రీత్ బుమ్రా 4-0-15-2, కార్బిన్ బోష్ 3-0-29-0, హార్దిక్ పాండ్యా 1-0-2-1, కరణ్ శర్మ 4-0-23-3.




# భోగి'కి 20 ఎకరాల్లో భారీ సెట్

పెన్ సత్తా సినిమా :శర్వానంద్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'భోగి'. సంపత్ నంది దర్శకత్వంలో కేకే రాధామోహన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో పీరియాడికల్ యాక్షన్ చిత్రంగా తెరకెక్కనుంది. మరో కథానాయికగా డింపుల్ హయతి నటిస్తున్నారు. 'ఫస్ట్ స్పార్క్' పేరుతో ఈ సినిమా కాన్సెప్ట్ వీడియోను చిత్ర యూనిట్ విడుదల చేసింది. బుధవారం సినిమా షూటింగ్ ప్రారంభమై గురువారం కూడా కొనసాగింది. '1960 నేపథ్యంలో ఉత్తర తెలంగాణ- మహారాష్ట్ర ప్రాంతాల్లో వింటేజ్ సెట్టింగ్‌తో 'భోగి' సినిమా తెరకెక్కిస్తున్నట్లుగా చిత్ర యూనిట్ పేర్కొంది. ప్రొడక్షన్ టీం ఆరు నెలల కష్టపడి దాదాపు 20 ఎకరాల్లో భారీ సెట్ వేసింది. విధి, పోరాటం, మార్పు, తిరుగుబాటు అంశాల మేళవింపుతో ఈ సినిమా కథనం ఉండనుంది.



# కనెక్టింగ్ క్రియేటర్స్, కనెక్టింగ్ కంట్రీస్ పేరుతా వేవ్స్ మొదలయ్యాయి

పెన్ సత్తా సినిమా : మే 1 నుండి 4 వరకు వరుసగా నాలుగు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ వేవ్స్ జరగనున్నాయి. గురువారం ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. కనెక్టింగ్ క్రియేటర్స్, కనెక్టింగ్ కంట్రీస్ అనే ట్యాగ్ లైన్‌తో ఈ వేవ్స్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నారు. మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం ఇది. ఈ కార్యక్రమానికి ఆయా రంగాలకి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటులు అమితాబ్ బచ్చన్, రణ్‌బీర్ కపూర్, దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం ముంబయి చేరుకున్నారు.



# భారత్‌కు ఓదార్పు విజయం

గ్జియామెన్ (చైనా): సుదీర్మన్ కప్ మిక్స్‌డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ లో నాకౌట్‌కు చేరడంలో విఫలమైన భారత్‌కు ఓదార్పు విజయం లభించింది. గ్రూప్-డి లో భాగంగా. సుదీర్మన్ కప్ మిక్స్‌డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ లో నాకౌట్‌కు చేరడంలో విఫలమైన భారత్‌కు ఓదార్పు విజయం లభించింది. గ్రూప్-డిలో భాగంగా గురువారం జరిగిన ఆఖరి పోరులో 3-2 తో ఇంగ్లండ్ పై గెలుపొందింది. సింగిల్స్‌లో అనుపమా ఉపాధ్యాయ, సతీష్ కరుణాకరన్, డబుల్స్‌లో తనీషా/శ్రుతి మిశ్రా తమ మ్యాచ్‌ల్లో నెగ్గారు. గ్రూప్ తొలి రెండు మ్యాచ్‌ల్లో డెన్మార్క్, ఇండోనేసియా చేతిలో ఓడడంతో భారత్ నాకౌట్ అవకాశాలు గల్లంతయ్యాయి.




"PEN SATTA" Telugu Daily Printed, Published and owned by CHINTAMANENI ANILKUMAR, D.NO.1-1, RAJULA ILLA PAKKANA,VENKATAPURAM, THANAM POST, MUNAGAPAKA MANDAL, ANAKAPALLI, VISAKHAPATNAM, ANDHRAPRADESH-531021. Published at D.NO.1-1, RAJULA ILLA PAKKANA,VENKATAPURAM, THANAM POST, MUNAGAPAKA MANDAL, ANAKAPALLI, VISAKHAPATNAM, ANDHRAPRADESH-531021. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021. Editor : CHINTAMANENI ANILKUMAR, D.NO.1-1, RAJULA ILLA PAKKANA,VENKATAPURAM, THANAM POST, MUNAGAPAKA MANDAL, ANAKAPALLI, VISAKHAPATNAM, ANDHRAPRADESH-531021. Cell : 98853 15759, RNI.NO.APTEL/2023/87729, E-mail:anilchintamaneni@gmail.com